అనుబంధ సందేశం

# లయావస్థ అనంతర ప్రయాణం

## నీరు తాను గతంలో హైడ్రోజన్ అనే విషయం మరచిపోయినప్పుడు



పూజ్య దాజీ

70వ జన్మదిన సందర్భంగా ఇచ్చిన సందేశానికి అనుబంధం

సెప్టెంబర్ 28, 2025, కాన్హా శాంతి వనం



అనుబంధ సందేశం

# లయావస్థ అనంతర ప్రయాణం

## నీరు తాను గతంలో హైడ్రోజన్ అనే విషయం మరచిపోయినప్పుడు

ప్రియతములారా!

ఆధ్యాత్మిక ప్రయాణం ప్రాథమికంగా ఒక వైరుధ్యతను కలిగి ఉంటుంది. మనం చిట్టచివరి గమ్యంగా భావిస్తున్నది, వాస్తవానికి నిజమైన ఎదుగుదలకు ప్రారంభం మాత్రమే! ఈ అవగాహన - సెప్టెంబర్ 2025 భండారా సందర్భంగా పంచుకున్న సందేశంలోని కేంద్ర భావనగా – మన పురోగతి, విజయం మరియు ఆత్మసాక్షాత్కారం యొక్క స్వభావాన్ని గురించి మనకున్న అత్యంత ప్రాథమిక అభిప్రాయాలను పునఃపరిశీలించమని మనలను ప్రేరేపిస్తుంది.

మన ప్రపంచంలోని ప్రజలు ‘ముగింపుల’ పట్ల ఎక్కువ మక్కువ చూపుతారు. మనం పట్టభద్రులవ్వడం, పదవీవిరమణ చెయ్యడం లేదా ఆత్మసాక్షాత్కారాన్ని పొందడాన్ని అంతిమ లక్ష్యాలుగా పరిగణిస్తాం. అయితే ప్రకృతి మనకి మరో విధంగా చూపుతుంది. ఒక విత్తనం చీకటిలో సంఘర్షిస్తూ, చివరికి నేలను చీల్చుకొని బయటకు రావడం అనేది తన ప్రయాణాన్ని పూర్తి చేసినట్లా? కానే కాదు! అది దాని ప్రారంభం మాత్రమే! నేలను చీల్చుకు రావడం లక్ష్యం కాదు — కాంతిని గ్రహించి, ఎదిగి, ఫలాలనిచ్చి, నీడను ఇచ్చి, చివరికి క్రొత్త విత్తనాల కోసం మట్టిగా మారడం అనే తన జీవిత లక్ష్యానికి అది తొలి అడుగు మాత్రమే!

అయితే ప్రకృతి మనకి మరో విధంగా చూపుతుంది. ఒక విత్తనం చీకటిలో సంఘర్షిస్తూ, చివరికి నేలను చీల్చుకొని బయటకు రావడం అనేది తన ప్రయాణాన్ని పూర్తి చేసినట్లా? కానే కాదు! అది దాని ప్రారంభం మాత్రమే! నేలను చీల్చుకు రావడం లక్ష్యం కాదు — కాంతిని గ్రహించి, ఎదిగి, ఫలాలనిచ్చి, నీడను ఇచ్చి, చివరికి క్రొత్త విత్తనాల కోసం మట్టిగా మారడం అనే తన జీవిత లక్ష్యానికి అది తొలి అడుగు మాత్రమే!

బాబూజీ, ‘లయావస్థ మిమ్మల్ని ఒక ప్రారంభకునిగా చేస్తుంది’ అని అన్నప్పుడు వారి ఉద్దేశం ఇదే! చినుకు సముద్రంలో కలిసిపోయే సమయంలో కూడా చినుకుగా ఉంటూనే సంబరం చేసుకుంటే, ఆ చినుకు వాస్తవానికి సముద్రంలో లయం కాలేదని అర్థం. నిజమైన లయావస్థలో ఆస్వాదించేందుకు అక్కడ ఎవరూ మిగిలి ఉండరు. ఇదే దీనిలో ఉన్న అతిపెద్ద వైరుధ్యత.

## మార్పు వెనక ఉన్న శాస్త్రం మరియు తత్వం

ప్రాథమిక రసాయన శాస్త్రం మనకు బోధించే ప్రగాఢమైన పాఠాన్ని పరిశీలించండి. హైడ్రోజన్ అస్థిరమైనది, ప్రమాదకరమైనది మరియు అంతుచిక్కనిది. ఆక్సిజన్ మంటలను రగుల్కొల్పడమే కాక అన్నింటినీ దహించి వేస్తుంది. అయినప్పటికీ ఆ రెండూ కలిసినప్పుడు అవి వినాశ హేతువులు అవుతున్నాయా? అవి సమస్త జీవనానికి ఆధారమైన నీరుగా ఏర్పడేందుకు లయమవుతున్నాయి. అయితే ఇక్కడ ఎంతో లోతైన సత్యం ఉంది. నీరు తాను హైడ్రోజన్ నని మరిచిపోతుంది. దానిలో ఆ ప్రేలుడు స్వభావం ఇక ఏమాత్రమూ ఉండదు. ఆ స్వభావం కనీసం అణగారిన రీతిలో కూడా ఉండదు. తన అసలు స్వభావం అస్తిత్వంలోకి రావడానికి వీల్లేనంతగా దాని పరివర్తన పరిపూర్ణం  అవుతుంది.

ఇది మన ఆధ్యాత్మిక పురోగతితో పోల్చదగినది. తరచుగా మనం ఆధ్యాత్మిక పురోగతికి అర్థం, మన ప్రస్తుత స్థితికి ఎంతో కొంత కలపడం అంటే క్రొత్త విషయాలను నేర్చుకోవడం లేదా వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవడంగా భావిస్తాం. అయితే నిజమైన పరివర్తన ఒక రసవాదం (ఆల్కెమీ) లాంటిది. ఇది మీ అహాన్ని పెంచుకోవడం కాదు. ఒక భిన్నమైన ప్రయోజనానికి, మీరు సంపూర్ణంగా వేరేగా తయారవడానికి ఈ పరివర్తన సహాయపడుతుంది.

తరచుగా మనం ఆధ్యాత్మిక పురోగతికి అర్థం, మన ప్రస్తుత స్థితికి ఎంతో కొంత కలపడం అంటే క్రొత్త విషయాలను నేర్చుకోవడం లేదా వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవడంగా భావిస్తాం. అయితే నిజమైన పరివర్తన ఒక రసవాదం (ఆల్కెమీ) లాంటిది. ఇది మీ అహాన్ని పెంచుకోవడం కాదు. ఒక భిన్నమైన ప్రయోజనానికి, మీరు సంపూర్ణంగా వేరేగా తయారవడానికి ఈ పరివర్తన సహాయపడుతుంది.

భగవద్గీత, 'స్వధర్మం' గురించి చర్చిస్తుంది. అంటే మీ వ్యక్తిగత ధర్మం లేదా లక్ష్యం గురించి అన్నమాట. అయితే మనలో ప్రగాఢమైన పరివర్తన జరిగి, మన స్వభావం, అంటే మనలో ఉండవలసిన ప్రకృతే మారిపోతే ఏం జరుగుతుంది? నీటికి ఉన్న ధర్మం, హైడ్రోజన్, ఆక్సిజన్ ల ధర్మం వేర్వేరుగా ఉంది. ఇప్పటి క్రొత్త ధర్మం ఏమిటంటే ప్రవహించడం, పోషించడం, శుద్ధి చేయడం, జీవనానికి ఆధారం ఇవ్వడమే.

**సందేశం:** మనం మెరుగైన బిందువులుగా తయారవడం లేదు. 'బిందుత్వం' అనేది ఎప్పుడూ మన స్వభావం కాదని మనం నేర్చుకుంటున్నాం. ఎంతో ముఖ్యమైన ఈ అవగాహన కూడా అసలైన పని ప్రారంభించడానికి మనల్ని కేవలం సిద్ధపరుస్తుంది.

మన నిత్య జీవితంలో ఈ అవగాహన ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది? మొదటిగా ఇది మనం సమస్యలు, సవాళ్ళని చూసే విధానాన్ని మార్చేస్తుంది. అవగాహన ఏర్పడిన వ్యక్తి, తన ప్రయాణంలో ట్రాఫిక్ జామ్ లను ఒక సమస్యగా పరిగణించడు. తానూ ఆ ప్రవాహంలో ఒక భాగమేనని భావిస్తాడు. అందువల్ల ఇది వాళ్ల ప్రతిస్పందనలను ప్రభావితం చేస్తుంది. 'తాము తొందరగా అక్కడికి చేరాలి' అనే ఉద్దేశ్యంతో కాకుండా, మొత్తం ప్రవాహ ప్రక్రియకు ఉపయోగపడే ఉద్దేశ్యంతో వాళ్ళు మరో భిన్నమైన మార్గాన్ని ఎంచుకోవచ్చు.

ఈ అవగాహన సంబంధాలను సమూలంగా మార్చివేస్తుంది. రెండు బిందువులు కలవాలని అనుకుంటూ, విడిగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నప్పుడే ఎక్కువ విభేదాలు ఏర్పడతాయి. అదే ఆ ఇద్దరు వ్యక్తులూ – మనం వేర్వేరు బిందువులు కామనీ, ఒకే నీటి యొక్క వ్యక్తీకరణలమని గ్రహించినప్పుడు- వేరు అనే భావన మటుమాయం అవుతుంది.

వైదిక సంప్రదాయం ప్రయత్నం గురించి, కృప గురించి మాట్లాడుతుంది. లయావస్థకు ముందు మనం సముద్రంగా తయారయ్యేందుకు ప్రయత్నిస్తాం. మనం ఎల్లప్పుడూ, పైకి ఒక బిందువుగా నటిస్తుండిన సముద్రమేనని లయావస్థ అనంతరం అర్థం చేసుకుంటాం. అయితే ఇక్కడే అత్యంత కష్టమైన భాగం వస్తుంది. మనం సముద్రమేనని తెలిసి ఉన్నప్పటికీ ఒక బిందువుగా ఉండడాన్ని ఎంచుకోవడమనేది చిక్కులతో కూడి ఉన్న ఒక వైరుధ్యం!

ఈ కారణం చేతనే బాబూజీ దీన్ని 'ప్రారంభం' అన్నారు. ఒక నటుడు తన పాత్రలో పూర్తిగా మైమరచిపోవచ్చు. అయితే నువ్వు నటిస్తున్నావన్న సంగతి తెలిసినప్పుడు, ఆ పాత్రను సంపూర్ణంగా పోషించగలవా? మీరు దివ్యులని తెలిసిన తర్వాత కూడా సామాన్య మానవులుగా ఉండడం సాధ్యపడుతుందా? అపరిమిత అస్తిత్వంగా ఉండి కూడా పరిమిత శరీరాన్ని అనుభూతి చెందగలరా?

## పరిమితం చేసుకోవడంలోని విజ్ఞత

ఇక్కడే తాత్వికత, నిజ జీవితంలో అన్వయించడం ప్రారంభమవుతుంది. నీరు తాను ఉన్న పాత్ర ఆకారాన్ని తీసుకుంటుంది. ఎందుకంటే నీటికి ఆకారం లేకపోవడం వల్ల కాదు, ఆకారం లేకుంటే ఉపయోగపడదు కాబట్టి. ఒక కప్పులో ఉన్న నీరు త్రాగదగినదిగా మారుతుంది. అది మేఘాలలో వర్షంగా మారుతుంది, అదే జీవంగా మారి రక్తనాళాలలో ప్రవహిస్తూ ఉంటుంది. అదేవిధంగా, మారగలిగే సామర్థ్యం మనల్ని శక్తిమంతులను చేస్తుంది.

మారగలిగే సామర్థ్యం మనల్ని శక్తిమంతులను చేస్తుంది.

లయావస్థ అనంతర యాత్ర అనేది పరిమితులను, పాటించాల్సిన నియమాలుగా కాకుండా సృజనాత్మక ఎంపికలుగా చూడడం నేర్చుకోవడం. మీకు వేరే అవకాశం లేక మీరు మీ ప్రస్తుత జీవితపు స్వరూపాన్ని ఎంచుకోలేదు. అది విశాల రూపకల్పనలో ఇముడుతుంది కాబట్టి ఎంచుకున్నారు.

లయావస్థ అనంతర యాత్ర అనేది పరిమితులను, పాటించాల్సిన నియమాలుగా కాకుండా సృజనాత్మక ఎంపికలుగా చూడడం నేర్చుకోవడం. మీకు వేరే అవకాశం లేక మీరు మీ ప్రస్తుత జీవితపు స్వరూపాన్ని ఎంచుకోలేదు. అది విశాల రూపకల్పనలో ఇముడుతుంది కాబట్టి ఎంచుకున్నారు.

"నేను లయమైపోయాను" అని చెప్పే ఆధ్యాత్మిక అహం అత్యంత ప్రమాదకరమైన ఒక ఉచ్చు. నీరుగా అయిపోయినట్లు నటిస్తున్నప్పటికీ అదింకా హైడ్రోజనే. నిజమైన నీటికి తాను ఏమిటో చెప్పుకోనవసరం లేదు. అది ప్రవహిస్తుంది, పోషణనిస్తుంది, శుభ్రపరుస్తుంది. తన అస్తిత్వమే దాని ప్రకటన.

ఈ అవగాహన ఆధ్యాత్మికంగా కనిపించడానికి పడే శ్రమల నుండి మనల్ని విముక్తులను చేస్తుంది. మీరు అన్నీ తెలిసినట్లు కనపడాల్సిన అవసరం లేదు. అసాధారణ రీతిలో మీరు మాట్లాడవలసిన అవసరం లేదు. మీరు కేవలం నీరులాగా ఉండాలి – ప్రస్తుత అవసరాలను తీర్చడానికి ఎల్లప్పుడూ అందుబాటులో, సహాయకరంగా, అనుకూలంగా ఉండాలి.

## అపరిమితమైన సేవ

గణిత శాస్త్రవేత్తలు బహుళ అనంతరాశుల్లో ప్రతి ఒక్కటీ మిగిలినవాటన్నిటినీ కలిగి ఉన్నప్పటికీ విభిన్నంగా ఉన్నాయని కనుగొన్నప్పుడు, వాళ్ళు ఒక ఆధ్యాత్మిక సత్యాన్ని స్పృశించారు. లయావస్థ తరువాతి యాత్ర అంటే పరిమాణంలో పెద్దగా అవడం కాదు, పరిమితుల్లో సేవ చేయడానికి అంతులేని మార్గాలను కనుగొనడం.

ఒక తల్లి తన బిడ్డకు ఆహారం ఇవ్వడంలో ఇది పరిపూర్ణంగా ప్రతిబింబిస్తుంది. జీవితాన్ని సంరక్షించుకోడానికి విశ్వాన్ని గురించి తెలుసుకోవలసిన అవసరం ఆమెకు లేదు. తాను చేయవలసిన దానికి, ఒక వ్యక్తి నుండి తల్లిగా తాను సంపూర్ణంగా, ఉత్తమంగా మారితే చాలు. కానీ ఈ “పరిమితి” ఉన్నా కూడా ఆమె ప్రేమ యొక్క అనంతత్వాన్ని స్పృశిస్తుంది.

**లయావస్థ తరువాతి యాత్ర అంటే పరిమాణంలో పెద్దగా అవడం కాదు, పరిమితుల్లో సేవ చేయడానికి అంతులేని మార్గాలను కనుగొనడం.**

ఈ బోధన మన ఆధ్యాత్మిక సాధన చేసే విధానాన్ని మారుస్తుంది. అసాధారణ అనుభవాలను కోరే బదులు దైనందిన జీవితంలోని లోతైన, గాఢమైన వాటిని గుర్తించడం నేర్చుకుంటాము. పాత్రలు కడగడమనేది సైతం విషయాలెలా పరిణతి చెందుతాయో నేర్పిస్తుంది. అవసరమైన దాన్ని ఎలా మార్పిడి చేసుకోవాలో శ్వాసించడం మనకు చూపిస్తుంది. ఎవరితోనైనా మనం మాట్లాడిన ప్రతిసారీ, ప్రేమ పేరుతో, చైతన్య పరిమితిని అభ్యసించే అవకాశం మనకు కలుగుతుంది.

అపరిమితంగా ఉండటం మనకు ఎక్కువ స్వేచ్ఛను ఇవ్వదు. ఇదెలాగంటే ఘన పదార్థంలా ఉండేందుకు మంచులా, పైకి వ్యాపించేందుకు ఆవిరిగా తయారవ్వాలో లేదా ప్రవహించడం కోసం ద్రవంలానే ఉండిపోవాలో నీరు ఎంచుకోవడం వంటిది. ప్రతీ స్థితీ సంపూర్ణంగా పనిచేస్తుంది. అలాగే వాటి మధ్య మార్పులు కూడా అవసరమైనప్పుడు సహజంగా జరిగిపోతాయి. అంతేగానీ మనుషులు ప్రస్తుత స్థితిపై అసంతృప్తిగా ఉన్నారని అది జరగదు. నిజమైన స్వేచ్ఛ అంటే బహుశా ఇదేనేమో!

**జీవన సందేశం:** మీ రోజును గడిపేటప్పుడు, మీరు సముద్రంగా మారడానికి ప్రయత్నించడం లేదని గుర్తుంచుకోండి. ఈ క్షణానికి తగినట్లు మీరు నీరుగా ఉండటం నేర్చుకుంటున్నారు. మీరు నీరు త్రాగినప్పుడు, జీవానికి సహాయపడేందుకు వాటి స్వంత అస్తిత్వాలను వదులుకున్న హైడ్రోజన్, ఆక్సిజన్ గురించి ఆలోచించండి. మీకు సమస్యలు వచ్చినప్పుడు, నీటిలాగా ఉండండి. మీ స్వంత అవసరాలను మాత్రమే కాకుండా మొత్తం అందరి అవసరాలను కూడా తీర్చగలిగే మార్గాన్ని కనుగొనండి.

అపరిమితంగా ఉండటం మనకు ఎక్కువ స్వేచ్ఛను ఇవ్వదు. ఇదెలాగంటే ఘన పదార్థంలా ఉండేందుకు మంచులా, పైకి వ్యాపించేందుకు ఆవిరిగా తయారవ్వాలో లేదా ప్రవహించడం కోసం ద్రవంలానే ఉండిపోవాలో నీరు ఎంచుకోవడం వంటిది. ప్రతీ స్థితీ సంపూర్ణంగా పనిచేస్తుంది. అలాగే వాటి మధ్య మార్పులు కూడా అవసరమైనప్పుడు సహజంగా జరిగిపోతాయి. అంతేగానీ మనుషులు ప్రస్తుత స్థితిపై అసంతృప్తిగా ఉన్నారని అది జరగదు.

లయావస్థ తరువాతి యాత్ర మరింత ప్రయోజనం పొందడం గురించి కాదు. ఉద్దేశపూర్వకంగా వదులుకోవడం ద్వారా మీరు ఏమి అవుతారో, మిమ్మల్ని మీరు పరిమితం చేసుకోవడానికి ఎంచుకోవడం ద్వారా మీరు ఎలా సేవ చేయగలరో, మీరు నిరాకారులని తెలుసుకుని కూడా పరిమితమైన మీ రూపాన్ని అంగీకరించడం ద్వారా మీరెలా ప్రేమించగలరో తెలుసుకోవడం.

ఇది అన్ని మార్గాలను అధిగమించిన మార్గరహిత మార్గం. మార్గాన్ని సృష్టించడం అంటే కేవలం మీపై స్వేచ్ఛను విధించుకోవడమే. జ్ఞానోదయం తర్వాత ఏమి వస్తుందని మాస్టర్లను అడిగితే, వారు చిరునవ్వు నవ్వుతారు. వారు మీకు ఒక గ్లాసు నీటిని ఇచ్చి, సాధారణమైనదానిలో అనంతాన్ని, సరళతలో గాఢతను, తగినంతలో ప్రతీదాన్నీ, సంతృప్తిలో సంపూర్ణతను కనుగొనేందుకు మిమ్మల్ని వేచి ఉండమంటారు.

ఆ సాక్షాత్కారంలో, అత్యంత అద్భుతమైన మార్పు జరుగుతుంది: సాధారణమైనది పవిత్రంగా అవదు, కానీ అది ఎల్లప్పుడూ పవిత్రంగానే ఉందని మీరు చివరికి తెలుసుకుంటారు. నీరు ఎల్లప్పుడూ పవిత్రంగానే ఉంది. ఎలా చూడాలనేది మనం నేర్చుకోవలసి వచ్చిందంతే!

మహా గురుదేవునికి ప్రార్థనలతో,
కమలేష్

సాధారణమైనది పవిత్రంగా అవదు, కానీ అది ఎల్లప్పుడూ పవిత్రంగానే ఉందని మీరు చివరికి తెలుసుకుంటారు. నీరు ఎల్లప్పుడూ పవిత్రంగానే ఉంది. ఎలా చూడాలనేది మనం నేర్చుకోవలసి వచ్చిందంతే!

